WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల సమస్యలు వెలుగెత్తుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న 'ప్రజాజ్యోతి' జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కొసం

వరంగల్

శుక్రవారం 30 ఆగష్టు 2024

పేజీలు :8

హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం



# మీడియా ముసుగులో ఇసుక దందా

- కవరేజ్ పై వెళ్ళిన మీడియా మిత్రులపై దూర్స్ ప్రవర్తన
- ఇసుక లారీల వద్ద అధిక వసూల్
- నామ మాత్రపు టిఎస్ఎండిసి పర్యవేక్షణ

## దుర్గం హాస్పిటల్‌లో దారుణం

### ప్రైవేట్ హాస్పిటల్ ధన దాహానికి మరో వ్యక్తి బలి

**హన్మకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 29( ప్రజా జ్యోతి):**

హన్మకొండ కాకజీ కాలనీలోనే దుర్గం హాస్పటల్లో దారుణం చోటుచేసుకుంది. పెద్ద పెండ్యాలకు చెందిన మనుకా అనిల్ (27) మూడురోజుల క్రితం వైరల్ ఫీవర్ తో స్థానిక ఆర్ఎంపీని సంప్రదించగా ఆర్.ఎం.పి హనుమ కొండ కాకాజీ కాలనీలోని దుర్గం హాస్పిటల్ కు వెళ్లాలని సూచించారు. దానితో కుటుంబ సభ్యులు పేషెంట్లు తీసుకుని దుర్గం హస్పటల్ లో జాయిన్ చేశారు. మూడు - మిగతా3లో




## కాలు విరిగిందని ఆసుపత్రికి వస్తే..
# ప్రాణం పోయింది



- ములుగు రోడ్డు లోని ఎన్ఎస్ఆర్ (అపోలో రీచ్) ఆసుపత్రి నిర్వాకం
- వైద్యుల నిర్లక్ష్యం వల్లే ప్రాణం పోయిందని బంధువుల ఆరోపణ
- ఆసుపత్రిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

# చికెన్ సెంటర్ లను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి .


భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఆగస్టు 29.: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ బొమ్మ నుండి పోలీస్ స్టేషన్ రోడ్డుకు ఉన్న చికెన్ సెంటర్ లను తొలగించాలని డిమాండ్ చేస్తూ అర్బన్ రజక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అర్బన్ రజక సంఘం అధ్యక్షుడు వైనాల శోభన్ బాబు మాట్లాడుతూ చికెన్ సెంటర్లకు, కూరగాయల మార్కెట్లో స్థలం కేటాయించినప్పటికీ ఇక్కడి నుండి ఖాళీ చేయక ఇక్కడే ఉంటూ వారిని ఆనుకొని ఉన్న ఇతర వ్యాపారస్తులకు తీవ్ర నష్టం చేస్తున్నారని వెంటనే వారి కేటాయించిన ప్రదేశాలలోకి వెళ్లేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు.వర్షాకాలం వచ్చిందంటే అంబేద్కర్ బొమ్మ నుండి కృష్ణ కాలనీ వరకు సైడ్ డ్రైనేజీ లేక నీరంతా షాపుల ముందు చేరి చికెన్ సెంటర్ నుండి వచ్చే వ్యర్థాలతో విపరీతమైన వాసన రావడం మూలాన హోటల్ గాని చిరు వ్యాపారులకు గాని ఎవరు కూడా గిరాకీ చేయడం లేదన్నారు పరిశుభ్రత పాటించకుండా చికెన్ సెంటర్ యజమానులు



చికెను విక్రయిస్తున్నారన్నారు వీరి మీద చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కోరారు కమిషనర్ వెంటనే స్పందించి వెంటనే సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో గోపరాజు రాజు, చిలకని రమేష్, ఓరుగంటి లక్ష్మి ,కుమార్, తోపాటు రజక సంఘ నాయకులు పాల్గొన్నారు

# సంతోష్ నాయక్ ని సన్మానించిన సేవాలాల్ సేన రాష్ట్ర, జాతీయ నాయకులు .

భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి ,ఆగస్టు 29 .:బుధవారం రోజున జనగామ జిల్లా కేంద్రంలోని కెమిస్ట్రీ భవన్ లో సేవాలాల్ సేన ప్రమాణ స్వీకారం సన్మాన మహోత్సవ సంకల్ప సభ, సేవాలాల్ సేన యావసాపక ప్రణాళిక త్రి సభ్య కమిటీ చైర్మన్ ధారవత్ ప్రేమ్ చంద్ నాయక్ గారి ఆధ్వర్యంలో జరిగింది, ఈ యొక్క సభలో గుగులోత్ సంతోష్ నాయక్ సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్రం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారిని సేవాలాల్ సేన రాష్ట్ర జాతీయ నాయకులు సన్మానించారు ఈ సందర్భంగా సేవాలాల్ విద్యార్థి రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేన రాష్ట్ర%శ్% లోని గిరిజన జాతి కి చిన్న సమస్య వచ్చినా వారి వెంట సేవాలాల్ సేన ఉంటుంది అని బంజారా జాతి ప్రయోజనాల కోసము సేవాలాల్ సేన రాష్ట్ర జాతీయ కమిటీ నాయకులు పని చేస్తున్నారు అని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 9 నేలలు గడుస్తున్న గిరిజన సంక్షేమ శాఖ కి మంత్రి ని నియమించకపోవటం బాధాకరం అన్ని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ని వెంటనే నియమించాల రాష్ట్ర ప్రభుత్వని కోరారు, రాష్ట్రంలో పెండింగ్ రియింబర్స్ మెంట్ నిదులు విడుదల చేయాలని మరియు రాష్ట్రంలో ని అన్ని గిరిజన సంక్షేమ హాస్టళ్లలో మెను ప్రచారం భోజనం పెట్టె విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని విదేశీ విద్య నిధిని ఒకరికి 40 లక్షలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ



విద్య శాఖలో బ్యాక్ లక్ పోస్టులు మంజూరూ చేయాలని, రాష్ట్రంలో అక్రమ డిప్యూటషన్ రద్దు చేయాలని కోరారు రాష్ట్రంలో ఎక్కడ గిరిజన విద్యార్థులకు సమస్యలు వచ్చిన వారి తరుపున సేవాలాల్ విద్యార్థి సేన ముందుండి పోరాటాలు చేస్తుంది అన్ని అన్నారు, ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు అంగోత్ రాం బాబు నాయక్, జాతీయ అధ్యక్షుడు భూక్య చిన్న బాబు నాయక్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్, త్రి సభ్య కమిటీ సభ్యులు ప్రొఫెసర్ జటోత్ రాజారాం నాయక్,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి ముడవత్ కృష్ణ నాయక్, గౌరవ అధ్యక్షుడు ముడవత్ బాలాజీ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెఖ్య నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లు రఘురాం నాయక్, సంజీవ్ నాయక్, రవి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# యువత మేలుకో డ్రగ్స్ మానుకో-ఏఎస్పీ శివం ఉపాధ్యాయ







మంగపేట మండలం ఆగస్టు 29 ప్రజాజ్యోతి.: యువత డ్రగ్స్ కు అలవాటు పడితే జీవితాలను, కుటుంబాలను కోల్పోతారని డ్రగ్స్ వాడిన యువతకు 2సంవత్సరాల శిక్ష తప్పదని ఏటూరునాగారం సబ్ డివిజన్ ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు. గురువారం హోప్ స్వచ్ఛంద సంస్థ, జిల్లా పోలీస్ మంగపేట ఎస్ఐ టీవీఆర్ సూరి ఆధ్వర్యంలో మంగపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో నిర్వహించిన సే నోటూ డ్రగ్స్ 2కె రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ 2కె రన్ లో మండలంలోని సుమారు 250 మంది యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కాలేజీ నుండి గంపోనిగూడెం కోమటిపల్లి క్రాస్ మీదుగా వైఎస్ఆర్ సెంటర్ నుండి కాలేజీ వరకు రన్ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో వచ్చిన యువతకు ఏఎస్పీ శివం ఉపాధ్యాయ బహుమతులు అందజేసి అనంతరం మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయుటలో తమవంతు కృషి చేయాలన్నారు.మండలంలో ఎక్కడైనా యువత, ప్రజలు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు వాడినట్లు మీదృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.ఈకార్యక్రమంలో ఏటూరునాగారం సీఐ శ్రీనివాస్, ఎస్ఐ టీవీఆర్ సూరి, హోప్ స్వచ్ఛంద సంస్థ వాలంటీర్స్ ఎస్డి ఖలీద్, కబ్బాక శ్రావన్, ఫయాజ్, మినహాజ్ హుస్సేన్, సాయి కిరణ్, రహ్మత్ పాషా, సుమన్, రవితేజ, సుంకోజు సాయి గణేష్, మౌనిక పాల్గొన్నారు.

# సంపూర్ణ రుణమాఫీని అమలు చేయాలి..




కొత్తగూడ ఆగస్టు 28(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సంపూర్ణ రుణమాఫీని అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపీకేఎస్)మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పూనేం ప్రభాకర్ ముల్కూరి జగ్గన్నలు అన్నారు.సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నేడు కొత్తగూడ ఎమ్మార్వో కు వినతిపత్రం ఇచ్చారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో గొప్పగా ప్రచారం చేసుకుంటున్నా రైతు రుణమాఫీ మూడు విడతలుగా చేసిన ఇంకా 40 శాతం మంది అ ర్హులైన రైతులకు రుణమాఫీ వర్తించలేదని అన్నారు. రేషన్ కార్డు ఉండాలని, ఇంటికొకరికే అని,2018 వరకు రెన్యువల్ చేయాలన తదితర షరతులు పెట్టటం హేయమైన చర్య అని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన 2 లక్షల లోపు రైతుల రుణమాఫీని అమలుచేసి వెంటనే నూతన పంట రుణాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం తీసుకురావాలని రైతు ఆదాయం రెట్టింపు చేస్తానని గొప్పలు చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ రైతు పంటకు గిట్టుబాటు ధర కల్పించే చట్టాన్ని ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నించారు. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల బకాయిలు రద్దు చేయడం, టాక్సు మినహాయింపు ఇవ్వటం లాంటి ఎన్నో సహాయక ప్రోత్సాహిస్తూ దేశానికి అన్న%శ్% పెట్టె రైతుకు మాత్రం మొండి చేయి చూపెట్టడం తగదన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రగతిశీల రైతు సంఘం నాయకులు పైండ్ల యాకయ్య ఈక బిక్షం గొంది సమ్మన్న కంగాల పాపయ్య కురుసం రంగయ్య ముద్రబోయిన కొమ్మాలు మాజీ ఎంపీటీసీ కల్తీ ఎర్రక్కమల్లేశం తదితరులు పాల్గొన్నారు. స్పందించిన ఎమ్మార్వో ప్రభుత్వానికి తెలియజేస్తానని హామీ ఇచ్చారు.....

# పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కి స్వదేశీఆగమన శుభాకాంక్షలు .



పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.
సీనియర్ నాయకులు పెద్దఎత్తున ఘన స్వాగతంపలికిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి. అభిమానులు.

రాయపర్తి మండలం ఆగస్టు 29 ప్రజా జ్యోతి. : విదేశీ పర్యటన ముగించుకొని గురువారం స్వదేశానికి విచ్చేసిన పాలకుర్తి అభివృద్ధి ప్రదాత ప్రియతమ నాయకురాలు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి కి హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లో పెద్దఎత్తున్న ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, యూత్ నాయకులు, అభిమానులు తదితరులు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కంటికి రెప్పలా కాపాడుకుంటా..!

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్**



గీసుగొండ,ఆగస్టు29(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షు లుకొమ్మాల (విశ్వనా దపురము)గ్రామ వాస్తవ్యులు జన్ను రమేష్ నా నమ్మ జన్ను నరసమ్మ అనారోగ్య కారణంగా గురువారం రోజున ఉద ˇయం స్వర్గస్తులైనారని విషయం తెలుసుకున్న గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ మండల నాయకులు శ్రీకాంత్ కలిసి రూపాయలు15000 ఆర్థిక సహాయం చేసారు.ఈ కార్యక్రమ%శీ%లో విశ్వనాదపురం గ్రామ పార్టీ అధ్యక్షులు భద్రు నాయక్,పాక్స్ డైరెక్టర్లు దాడి శివ,కృష్ణారెడ్డి,నరసింహ,క్రాంతి కుమార్ వెంకట్ దునికి కొమురయ్య శ్రావణ్,తదితరులు ఉన్నారు

## జనగామ జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



జనగామ జిల్లా ఆగస్టు 29(ప్రజాజ్యోతి):-జనగామ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పర్యటనజనగామ జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ లు శాలువాలు కప్పి, పూల మొక్కలతో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం కలెక్టోరేట్ లో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లను సందర్శించి పరిశీలించారు అనంతరం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఘనపూర్ (స్టేషన్) కడియం శ్రీహరి, జాయింట్ సెక్రటరీ భవాని శంకర్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జాతీయ గీతాన్ని ఆలపించారు ఆ తరువాత జిల్లా అభివృద్ధి, సంక్షేమంపై పవర్ పాయింట్ ప్రజంటెషేన్ ద్వారా జిల్లా కలెక్టర్ గవర్నర్ కి వివరిస్తూ.... తెలంగాణ ఏర్పడ్డాక ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి 2016 లో జనగామ జిల్లా ఏర్పడిందన్నారు. జిల్లాలో 12 మండలాలు ఉండగా, 281 గ్రామ పంచాయతీలు ఉన్నాయన్నారు. 2011 సెన్సస్ ప్రకారం జిల్లాలో మొత్తం 5,34,991 మంది జనాభా కలిగి ఉన్నారు. పాలకుర్తి సోమలింగేశ్వర స్వామి ఆలయం, చిల్పూర్ లోని బుగులు వేంకటేశ్వర స్వామి దేవాలయం, వల్మిడి రామాలయం, జాఫర్ గఢ్ నరసింహ స్వామి ఆలయం, బమ్మెర పోతన, ఇలా ఎన్నో చారిత్రక కట్టడాలకు జిల్లా నిలయంగా మారిందన్నారు. అలాగే పెంబర్తి హస్తకళలు జిల్లాకే తలమానికమని, పెంబర్తి గ్రామం 2023లో ఉత్తమ టూరిజం గ్రామంగా యునెస్కో గుర్తింపు పొందిందని తెలిపారు.అదే విధంగా ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని మహిళా శక్తి పథకం, స్వయం సహాయక సంఘాలకు చెందిన పలు అంశాలపై కలెక్టర్ వివరిస్తున్నారు

# మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని సిపిఐ ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో నిరసన.






### మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా.

భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, ఆగస్టు 29. : జయశంకర్ భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న కారల్ మార్క్స్ కాలనీ 25వ వార్డులో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 25వ వార్డు శాఖ ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతూ ర్యాలీగా బయలుదేరి మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాతరాజు సతీష్,, సిపిఐ పట్టణ కార్యదర్శి సొతుకు ప్రవీణ్ మాట్లాడుతూ... 25 వ వార్డులో అనేక సమస్యల తో బాధపడుతున్నారని ముఖ్యంగా మంచినీటి సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని కాలనీలో నివసించే ప్రజలందరూ రోజు కూలి పనులు చేసుకునే వారని వారి ఉదయం ఏడు గంటలకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చేసరికి టైం లేకుండా మున్సిపల్ అధికారులు మిషన్ భగీరథ ద్వారా వాటర్ సరఫరా చేస్తుంటే అవన్నీ వృధాగా పోయి ఎవరికి కూడా నీళ్లు దొరకనటువంటి పరిస్థితి నెలకొంది అన్నారు.. 25 వ వార్డు ప్రజలందరికీ ఒక సమయాన్ని కేటాయించి ఆ సమయం ప్రకారం ఎక్కువసేపు నీటిని కేటాయించాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా మిషన్ భగీరథ ద్వారా వచ్చే నిరంతా.. మురుకుగా రావడం వలన వాటిని తాగడం వల్ల ప్రజలు అనారోగ్య పాలవుతున్నారన్నా రు.అంతేకాకుండా కాలనీలో అంతర్గత రోడ్లు లేవని, డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేదని,. వర్షాకాలం వచ్చిందంటే.. డ్రైనేజీ నీరంతా ఇండ్లలోకి చేరే పరిస్థితి ఉందన్నారు.. అంతేకాకుండా.. కాలనీలో ఉన్న సెల్ టవర్ ను తొలగించాలని డిమాండ్ చేశారు, అంతేకాకుండా కుక్కల ,కోతుల బెడద పై సమస్యలపై మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ రేపు 25వ వార్డులో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో.. సిపిఐ జిల్లా సమితి సభ్యులు నేరెళ్ల జోసెఫ్, సిపిఐ 25వ వార్డు సభ్యులు.. పల్లెర్ల రజిత, పెద్దమముల సంధ్య, చందన, మమత, స్వప్న, యాకుబ్ పాషా, తిరుపతి, మట్టి కృష్ణ, రవన్న, అనుష, క్యాతరాజు మానస, పాల్గొన్నారు

## స్నేహ శిక్షణ కార్యక్రమాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేసిన డిఆర్డిఓ కౌసల్య.





రాయపర్తి మండలం ఆగస్టు 29 ప్రజా జ్యోతి.: రాయపర్తి మండల కేంద్రంలోని స్వర్ణ భారతి మండల సమాఖ్య కార్యాలయంలో నిర్వహిస్తున్న స్నేహ శిక్షణ కార్యక్రమాన్ని గురువారం అకస్మాత్తుగా సందర్శించి తగిన సూచనలు సలహాలు అందించిన అందించిన డి. ఆర్డి.ఓ.కౌ0సల్య దేవి .కార్యక్రమంలో ఎం.పీ.డీ.వో కిషన్ , ఏ.పీ.డి రేణుకా దేవి , డిపిఎంలు భవాని ,సుజాత ఏపీఎంలు సుధాకర్, కిరణ్ కుమార్, ఏపీవో కుమార్, ఉమెన్ హబ్ నుండి రమాదేవి, ట్రైనర్లు, ఈజీ .ఎం.ఎం సిబ్బంది, సీసీలు, మండల సమాఖ్య సిబ్బంది, వివోఏలు, అగర్బత్తుల తయారీ శిక్షణ కార్యక్రమం కోసం హాజరైన వారు పాల్గొన్నారు,కార్యక్రమాన్ని ఉద్దేశించి మేడం మాట్లాడుతూ కౌమార దశ పిల్లలు 15 నుంచి 18 సంవత్సరాల మధ్య వయసుగల వారిని స్నేహ సంఘాలుగా తయారు చేసి వారికి భద్రత, ఆరోగ్యం, పౌష్టికాహారం, సాధికారత మొదలగు అంశాలపై అవగాహన కల్పించి సమాజంలో మంచి స్థానంలో ఉండే విధంగా తీర్చిదిద్దే బాధ్యత మనందరి పైన ఉందని చెప్పారు.

## నేడే సిసిసి జనగామ యూట్యూబ్ చానెల్ లో "తనదాక వస్తే" షాట్ ఫిలిం విడుదల




జనగామ జిల్లా ఆగస్టు 29(ప్రజాజ్యోతి ):-కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ (సిసిసి యూట్యూబ్ ఛానల్,జనగామలో తనదాక వస్తే షాట్ ఫిలిం ఈనెల 30 న విడుదలకానున్నంది.ఈ సందర్భంగా గురువారం జనగామలో షాట్ ఫిలిం తమ్మినెల్ విడుదల చేశారు. ప్రస్తుతం సమాజంలో నిరాదరణ గురౌతున్న వృద్దులు కుటుంబాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను కథావస్తువుగా తీసుకుని రూపొందించినదే ఈ షాట్ ఫిలిం. రచన దర్శకత్వం లగిశెట్టి ప్రభాకర్, డిఒపి,ఎడిటింగ్ శ్రీకాంత్ నాయక్, నిర్మాత జి.కృష్ణ,నటినటులు యూట్యూబ్ నటినటులు లత, జి.కృష్ణ, అయిలా సొమనర్సింహచారి,కొట్టె శ్రీలత,లగిశెట్టి ప్రభాకర్ ,చిలుమోజు దక్షణమూర్తిసంగోజు సాయికుమార్,వంగ పద్మ,దామెర పద్మబండ్ల గీత తదితరులు నటించారు. ఈ సందర్భంగా కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి,గొంగిరెడ్డి విజయ చెన్నారెడ్డి (పెంబర్తి) అంబాల ఆంజనేయులు గౌడ్ (మాజీ సర్పంచ్,పెంబర్తి) ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ షాట్ ఫిలింను అందరు వీక్షించాలని, లైక్,కామెంట్,షేర్ చేయాలని సబ్స్క్రయిబ్ చేసుకోవాలని కార్యనిర్వాహకులు జి.కృష్ణ కోరారు.

# ధ్యాన్ చంద్ స్ఫూర్తితో యువత క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలి





## - వరంగల్ కలెక్టర్ డా.సత్య శారద

వరంగల్ సిటీ, ఆగస్టు29 (ప్రజాజ్యోతి): హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా వరంగల్ వెంకట్రామ కూడలి నుండి ఓ సిటీ మైదానం వరకు నిర్వహించిన జాతీయ క్రీడోత్సవ ర్యాలీను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా జెండా ఊపి ప్రారంభించారు. క్రీడాకారులతో కలెక్టర్ పరిచయం చేసుకొని, క్రీడాకారులచే నిర్వహించిన జూడో, కరాటే, రెస్లింగ్ ప్రదర్శనలను కలెక్టర్ పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రీడాకారులతో కలసి కాసేపు సరదాగా కబడ్డీ, క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యానచంద్ సేవలను గుర్తు చేసుకుంటూ జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఏర్పాటు చేయడం హర్షణీయమని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడలు విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్యం దృఢంగా ఉండేందుకు సహకరిస్తాయని, అలాగే క్రీడలు రోజువారీ జీవితంలో భాగంగా ఉండాలన్నారు. మేజర్ ధ్యాన్ చంద్ స్ఫూర్తితో యువత హాకీ వంటి క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలన్నారు. ఒలింపిక్స్ లో 4 సార్లు స్వర్ణ పతకాలు గెలిచిన ధ్యాన్ చంద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో ప్రతిభ కనబర్చాలన్నారు. అంతేకాకుండా క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ప్రొఫెషనల్ ప్లేయర్స్ గా ఎదిగి, ఒలింపిక్స్ కు దేశానికి ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఓ సిటీ స్టేడియంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు కోచ్ లు, ఫిజికల్ డైరెక్టర్లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి సత్యవాణి, జాతీయ యువజన అవార్డ్ గ్రహీత పరశురాములు, కోచ్ లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీగా తెట్టెకుంట తండ.

## ఎంపీడీవో కిషన్.

రాయపర్తి మండలం ఆగస్టు 29 ప్రజా జ్యోతి.: వరంగల్ జిల్లాలోని రాయపర్తి మండలానికి నూతన గ్రామపంచాయతీగా తిరుమలాయ పల్లి గ్రామపంచాయతీ నుండి తేట్టకుండా తండా ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో కిషన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రాయపర్తి మండలంలో 39 గ్రామపంచాయతీ ఉండగా రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరో గ్రామపంచాయతీని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. దీంతో రాయపర్తి మండలంలో ఇకనుండి 40 గ్రామపంచాయతీలు ఉంటాయనితెలిపారు. ఇది కాకుండా మండలంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ గ్రామపంచాయతీ పేరును శివరాంపురం గ్రామపంచాయతీగా పేరు మార్చడం జరిగిందని తెలిపారు. అలాగే జయరాం తండా ఎస్ నుండి సూర్య తండ రామనగర్ తండాలను వెంకటేశ్వర పల్లి గ్రామపంచాయతీలో కలపడం జరుగుతుందని తెలిపారు. బాలాజీ తండాలోని టేకుల తండా బిల్ నాయక్ తండాలను పూకల గ్రామపంచాయతీలో కలపడం జరిగిందని ఆయన తెలిపారు.

# వర్షాలకు నేలకొరిగిన ఇల్లు.

## - పరిశీలించిన వెంకటాపురం తహశీల్దార్.



వెంకటాపురం ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండలం బర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చిరుతపల్లి గ్రామంలో అట్టం .కృష్ణమూర్తి అనే ఆదివాసి కుటుంబానికి చెందిన పెంకుటిల్లు ఈ మధ్య కురిసిన భారీ వర్షాలకు కూలిపోయింది.ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదు. సమాచారం తెలుసుకున్న వెంకటాపురం తహశీల్దార్ లక్ష్మీ రాజయ్య గురువారం సిబ్బందితో కలిసి నేలకొరిగిన అట్టం.కృష్ణమూర్తి ఇంటిని సందర్శించి బాధిత కుటుంబం నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆ కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం కోసం ఐటిడిఏ పిఓ కు నివేదిక పంపించనున్నట్లు తెలిపారు.

# కల్యాణ లక్ష్మి- షాదీ ముబారక్ సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ

## రుణమాఫీ కానీ రైతులు అధైర్య పడొద్దు

## 2 లక్షల రుణమాఫీ ప్రభుత్వం చేయడానికి సిద్ధంగా ఉంది

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట ఆగస్టు 29 (ప్రజా జ్యోతి): వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో వర్ధన్నపేట టౌన్ మండల పరిధిలోని పలు గ్రామాలలోని కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ లబ్ధిదారులకు సుమారు 40 లక్షల 4వేల 640రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు . సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ చేసిన ప్రజా ప్రభుత్వం. రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వం లక్ష్యం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే అన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ నెంబర్ కి కాల్ చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది. రుణమాఫీ కానీ రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రతిపక్షాలు చెప్పే చెప్పుడు మాటలు నమ్మవద్దు మీకు ఏ సమస్య ఉన్న, నా దృష్టికి తీసుకురండి సమస్యను పరిష్కరిస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ,,,వర్ధన్నపేట టౌన్ మండల పరిధిలోని అనారోగ్యానికి గురైన 87 మంది బాధితులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు సుమారు 22 లక్షల 76 వేల 500రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విజయ్ సాగర్ వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, తుమ్మల రవీందర్, కొండేటి అనిత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల ఆధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకన్న గౌడ్ తో పాటు మండల నాయకులు మరియు పలు గ్రామాల అధ్యక్షులు వర్ధన్నపేట మండల పరిధిలోని జిల్లా, మండల, గ్రామ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...



# సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



కేసముద్రం ,ఆగస్టు 29 (ప్రజాజ్యోతి): రోజురోజుకు నేరగాళ్లు కొత్త పుంతలు తొక్కుతూ ఉండడంతో నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ అన్నారు.కేసముద్రం మండలం కల్వల గ్రామంలోని మోడల్ స్కూల్ లో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఇది హైటెక్ యుగమని ప్రతి ఒక్కరు నిత్య జీవితంలో సెల్ ఫోన్ తో అనుసంధానం అయివుండడం వల్ల ఆ సెల్ ఫోన్ ద్వారా సైబర్ నేరాలకు గురయ్యే ప్రమాదాలు ఉన్నాయని అన్నారు.వాటివల్ల మహిళలు ప్రమాధ బారిన పడే అవకాశం ఉంటుందని,అవసరం మేరకు మాత్రమే సెల్ ఫోన్ వాడాలని విద్యార్థులకు సూచించారు.ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు.అలాగే విద్యార్థి దశలోనే ఉన్నత శిఖరాల పైపు ఆలోచన విధానం ఉండాలని,చదువుకుంటే జ్ఞానంతో పాటు మంచి క్రమశిక్షణ అవలంబిస్తుందని అది మానవున్ని సన్మార్గంలో పయనించేలా చేస్తుందని తెలిపారు.విద్యార్థులందరూ కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు.

# ఇంటింటి సర్వే త్వరగా పూర్తి చేయాలి, తహసిల్దార్,

శాయంపేట ఆగస్టు 29 ప్రజా జ్యోతి : బి ఎల్ వో లు ఇంటింటి సర్వేను త్వరగా పూర్తి చేయాలని తహసిల్దార్ సుహాసిని అన్నారు. గురువారం తాహసిల్దార్ కార్యాలయంలో బి ఎల్ ఓ ల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బిఎల్ఓ లు ఇంటింటి సర్వే చేసి తప్పులను మరియు కొత్త ఓటర్లను గుర్తించి బిఎల్ఓ యాప్ లో అప్లోడ్ చేయాలని తప్పులు ఉంటే ఫామ్ 8 ద్వారా సవరణలు చేయాలని వారికి సూచించారు. మరణించిన వారిని గుర్తించి ఫారం 7 ద్వారా మరణ ధ్రువీకరణ పత్రం అప్లోడ్ చేసి మరణించిన ఓటర్లను తొలగించాలని అన్నారు. బిఎల్ఓ లు తమ విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ అధికారి ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ ఇమామ్, డిప్యూటీ తాసిల్దార్ ప్రభావతి సూపర్వైజర్లు శరత్ కుమార్, అచ్చారావు, రమేష్ శైలజ బియల్ ఓ సంఘం అధ్యక్షుడు వంగేటి సత్యం బి ఎల్ ఓ పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు.



రాయపర్తి మండలం ఆగస్టు 29 ప్రజా జ్యోతి.: రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండలం బంధన్ పల్లి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలుకపల్లి రమేష్ తండ్రి ఎలుకపల్లి సోమయ్య గురువారం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల మాజీ ఎం.పి.పి జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, మాజీ సర్పంచ్ దీప్ల నాయక్,సోషల్ మీడియా అధ్యక్షుడు అశ్రఫ్ పాషా, గ్రామ పార్టీ ఇంచార్జి సంకినేని ఎల్లస్వామి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడారంగానికి ధ్యాన్ చంద్ సేవలు మరువలేనివి



కేసముద్రం , ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) :జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల,కేసముద్రం విలేజ్ లో హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు కొత్త జగన్మోహన్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు కొత్త జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ఒలంపిక్స్ లో హాకీ క్రీడలో బంగారు పతకం సాధించిన కెప్టెన్ గా కీర్తి ఘడించారని కొనియాడారు.హిట్లర్ లాంటి నియంతలకు కూడా లొంగకుండా భారతదేశం తరుపున ఒలంపిక్స్ లో పాల్గొని దేశ కీర్తిని ప్రపంచమంతా చాటిన గొప్ప దేశభక్తిడి గా పేరు పొందారని పేర్కొన్నారు.స్పోర్ట్స్ డే సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ కస్తూరి పద్మ విద్యార్థులతో వివిధ క్రీడల్ని ఆడించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చీకటి వెంకటరామ్ నరసయ్య,బి. లింగమూర్తి,టి.నాగమణి,జి.రోజారాణి,ఈ.శ్రీనివాస్,ఎస్. సుధాకర్, యు.సుజాత,ఎండి. అఫ్జల్,జి.ఉమాశంకర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవరుప్పులలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



దేవరుప్పుల ఆగస్ట్ 29, (ప్రజాజ్యోతి):-మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పాండు కృష్ణ మాట్లాడుతూ.. ప్రపంచం గర్వించదగిన భారత హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ అని అన్నారు. ఆయన స్ఫూర్తితో మన క్రీడాకారులంతా విశ్వవేదికలపై భారత ఖ్యాతిని చాటారని తెలిపారు. శ్రీరాములు, సోమయ్య, సురంజన్ రెడ్డి, గంగరాజు, ఇనుముల నాగరాజు, తోటకూరి స్వప్న పాఠశాల సిబ్బంది తదితరులున్నారు.

# ఆడపిల్లల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపాలి

**స్నేహ కార్యక్రమాలను విజయవంతం చేయండి**
**బాలిక సంఘాలే రేపటి దేశ భవిష్యత్తుకు పునాది కావాలి**
**జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ లు భవాని దయాకర్**




వర్ధన్నపేట ఆగష్టు 29 (ప్రజా జ్యోతి): బాలికా సంఘాల ఏర్పాటుతో ఆడపిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాలని డిఆర్డిఏ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లు మునిగాల దయాకర్, భవాని సూచించారు. గురువారం మండల కేంద్రంలో బృందావన మండల మహిళా సమైక్య కార్యాలయంలో స్నేహ కార్యక్రమాలపై గ్రామస్థాయి ట్రేనర్లకు ఒకరోజు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 11 నుండి 19 సంవత్సరాల లోపు కౌమర దశ బాల బాలికలకు వయసుతో పాటు శరీరంలో వచ్చే మార్పులు, వారి ఎదుర్కొనే పలు ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించవలసిన బాధ్యత శిక్షకుల పై ఉందన్నారు. బాలికల సంఘాలే దేశానికి రేపటి బంగారు భవిష్యత్తుకి పునాది రాళ్లు కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఐసిడిఎస్ సిడిపిఓ దేపోరా ఏపీఎంలు అశోక్, వేణు, సుధాకర్ సీసీలు మాస్టర్ ట్రేడర్స్ గోలి కొమురయ్య, రమేష్, అనిల్ మండల సమైక్య ప్రతినిధులు అరుణ సునీత వివిధ గ్రామాల గ్రామస్థాయి ట్రేనర్స్ వివోఏలు తక్కలపల్లి పద్మావతి, కత్తి, ప్రవంతి ,పద్మ ,కవిత, జ్యోతి, కొండేటి సుమన్, బాబు ,సుజాత, మంజుల, స్వరూప, రమా తదితరులు పాల్గొన్నారు...

# ఫోర్జరీ సంతకాలు.. నకిలీ స్టాంపులు

- వరంగల్ మండల కార్యాలయం పేరుతో నకిలీ స్టాంప్, తహశీల్దార్ సంతకం ఫోర్జరీ చేసిన ఘనుడు
- నిందితుడుపై కేసు నమోదుకు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన తాహసీల్దార్ ఇక్బాల్




వరంగల్ సిటీ, ఆగస్టు29 (ప్రజాజ్యోతి): వినాయక ఫైనాన్స్ పేరుతో మని లెండింగ్ వ్యాపారం కొరకు వరంగల్ నగరం ఏనుమాములకు చెందిన పస్తం సతీష్ వరంగల్ తహసీల్దార్ కు దరఖాస్తు చేసుకున్నాడు. దానికి సంబంధించి గత సంవత్సరం 2023 లో లైసెన్సు పొందినట్లు ప్రొసీడింగ్స్, లైసెన్స్ కాపీని సమర్పించాడు. ఇటు దరఖాస్తును పరిశీలించిన వరంగల్ తహసిల్దార్ మనీ లెండింగ్ లైసెన్స్ కోసం సమర్పించిన ప్రొసీడింగ్ నకిలీవని తేల్చారు. తహశీల్దార్ సంతకం ఫోర్జరీ, నకిలీ స్టాంపులతో 2023లో ప్రొసీడింగ్స్ కాపీ తయారీ చేసినట్లు గుర్తించారు. 2024 సంవత్సరానికి గాను రెన్యువల్ కొరకై అదే నకిలీ ప్రొసీడింగ్స్ కాపీ జతపర్చినట్లు పేర్కొన్నారు. ప్రొసీడింగ్స్ కాపీ, సంతకం, స్టాంపులు పరిశీలించిన వరంగల్ తహశీల్దార్ ఇక్బాల్ అవి ఫోర్జరీ అని నిర్ధారణ చేసి, సంబంధిత వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని గురువారం మట్టేవాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# ఏకశిల హై స్కూల్ లో జాతీయ క్రీడాదినోత్సవం తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



హన్మకొండ, ఆగస్ట్29(ప్రజా జ్యోతి):భారత హాకీ క్రీడాకారుడైన ధ్యాన్చంద్ సూచకంగా అతని జన్మదినం ఆగష్టు 29న 'జాతీయ క్రీడాదినోత్సవం', ప్రముఖ రచయిత, సామాజిక దార్శనికుడు గిడుగు వెంకట రామమూర్తి జన్మదినాన్ని 'తెలుగు భాషా దినోత్సవం' గా జరుపుకునే సందర్భంగా హన్మకొండ కె.యు.సి రోడ్ గల ఏకశిల హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ప్రస్తుత కాలంలో చదువులకు మాత్రమే ప్రాధాన్యతను ఇవ్వకుండా శారీరక వ్యాయమం కోసం క్రీడలు కూడా అత్యంత ప్రధానమైనవని తెలియజేస్తూ విద్యార్థినీ విద్యార్థులు పలు రకాల ఆటలలో పాల్గొన్నారు .మన తెలుగు భాషా గొప్పదనాన్ని తెలియజేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు . ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఎవరైతే వారివారి అభిరుచికి తగిన పలు రకాల క్రీడల పట్ల మంచి నైపుణ్యం ప్రదర్శిస్తారో వారికి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలియజేశారు. క్రీడలు కేవలం శారీరక ఆరోగ్యం ఇవ్వడంతో పాటు మానసిక ఉత్తేజాన్ని, ఏకగ్రతను పెంపొందిస్తాయని తెలియజేసారు. గెలుపోటముల స్ఫూర్తితో పాటు, సోషల్ స్కిల్స్, టీం వర్క్ సామర్థ్యాలు, చురుకుదనం వంటివే కాకుండా చాలా రకాల ప్రయోజనాలున్నాయని వివరించారు. అందువలన విద్యార్థినీ విద్యార్థులు తమకు నచ్చిన క్రీడను ఎంచుకొని, ప్రత్యేక సమయం కేటాయిస్తూ, మంచి ప్రావీణ్యం సంపాదించి పలువురికి ఆదర్శంగా నిలబడాలని ఆకాంక్షించారు. తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని మన మాతృభాషను ఎల్లప్పుడు గౌరవించాలని సూచిస్తూ, తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఏక శిల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి, ఉపాధ్యాయులు వేణుగోపాల స్వామి, రవీందర్, రవి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళ శక్తి క్యాంటీన్ లకు మార్గదర్శకాలు లేవా...?





## నోటిఫికేషన్ విడుదల చేయకుండా క్యాంటీన్ ను కేటాయిస్తారా...?

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 29(ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు చేయూత ఇవ్వాలనే ఉద్దేశంతో మహిళలకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణపరిమితితో మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రభుత్వ కార్యాలయాల్లో కేటాయిస్తున్నారు.ఇందుకు గాను మహబూబాబాద్ జిల్లాలో 5 ప్రభుత్వ సంస్థల యందు క్యాంటీన్ లను కేటాయించింది. కానీ వీటికి ఎలాంటి మార్గదర్శకాలు ఇచ్చిన దాఖలాలు కనిపించడం లేదు.ఆ వివరాల కోసం సంబంధిత అధికారిని వివరాల కోసం సంప్రదించగా మండల వ్యాప్తంగా ఉన్న స్వయం సహాయక సంఘాల నుండి ఎవరు ముందుకు వస్తె వారికే కేటాయిస్తామని చెప్పడం గమనార్హం. ఎటువంటి నోటిఫికేషన్ విడుదల చేయకుండా మొదట సంప్రదించిన వారికే కేటాయించడం వల్ల మహిళా శక్తి క్యాంటీన్ ల కొరకు ఎవరిని సంప్రదించాలో విది విధానాలు తెలియక స్వయం సహాయక సంఘాల మహిళలు తర్జన భర్జన పడుతున్నారు. మరో వైపు ఇప్పటికే క్యాంటీన్ లు నిర్వహిస్తున్న కొందరు, కొంత మంది అధికారుల పైరవీలు అండదండలతో మరల గుట్టు చప్పుడు కాకుండా క్యాంటీన్ లు దక్కించుకుంటున్నారు. క్యాంటీన్ కాలపరిమితి ఎన్ని సంవత్సరాలు..? ఎంత మొత్తం బాడుగ చెల్లించాలో తెలియజేయకుండా మహిళ శక్తి క్యాంటీన్ లను ఎవరెవరికి ఎలా కట్టబెడ్తున్నారు అని స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రశ్నిస్తున్నారు.... ఇప్పటికైన కలెక్టరు సంబంధిత అధికారులను సంప్రదించి మహిళా శక్తి క్యాంటీన్ లను ఎవరెవరికి ఎలా కేటాయిస్తున్నారో ఆరా తీస్తారా....? ఎవరెవరికి ఏ ఏ రీతిన కట్టబెడ్తున్నారో తెలియజేస్తారా వేచి చూడాల్సిందే...

# రెండు లక్షల రుణమాపిని షరతులు లేకుండా మాఫీ చేయాలి

**రైతులను విస్మరిస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం**

**సిపిఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా**

**సిపిఎం మండల పార్టీ కార్యదర్శి బెల్లంకొండ.వెంకటేష్**



బచ్చన్నపేట ఆగస్టు 29 (ప్రజాజ్యోతి): రెండు లక్షల రుణమాపిని వెంటనే ఏ షరతులు లేకుండా మాఫీ చేయాలి సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. గురువారం బచ్చన్నపేటలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతుల రుణమాఫీని ఏ షరతులు లేకుండా రుణమాఫీ పూర్తి చేయాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేసారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్ఐ శ్రీనివాస్ కు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ. రెండు లక్షల రుణమాఫీని ఏకకాలంలో ఎన్నికల ముందు వాగ్దానాలు చేసి అమలు చేసే దాంట్లో అనేక నిబంధనలు విధించి రైతుల పట్ల రైతుల చిన్న చూపు చూసి రైతుల సంఖ్యను కుదించి వేయడం సరికాదని షరతు లేకుండా రుణమాఫీ చేయాలని కోరారు ఇప్పటివరకు 22 లక్షల రైతు ఖాతాలకు 179 33 కోట్లు జమ చేసినట్టుగా ప్రభుత్వం ప్రకటించింది ఎన్నికల నాడు ఏకకాలంలో అప్పు తీసుకున్న రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి ఆచరణలో అనేక కొర్రీలు పెట్టి రైతు రుణమాఫీ 40 శాతం కూడా పూర్తి చేయలేదని కేవలం కొద్ది మంది రైతులకు రుణమాఫీ చేశారని అన్నారు ఇప్పటికి అప్పుల పాలైన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే బ్యాంకుల్లో దగ్గర రైతుల వివరాలు తీసుకొని తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు లేని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు ఎడబోయిన రవీందర్ రెడ్డి, రామగళ్ళ అశోక్, తాడూరు వెంకటమ్మ,తాడెం రాములు, బడంగల్ బలరాములు, కంత్రి ఐలయ్య, పొన్నాల రాజవ్వ, చక్కని సులోచన, అమరాజు లక్ష్మి, జేరిపోతుల ఇందిర, కడప లక్ష్మి, తుడుమదు ప్రసాద్, పాల్గొన్నారు.

# పీఎం శ్రీ సైన్స్ ల్యాబ్ నిర్మాణ పనులు పరిశీలన

పాలకుర్తి ఆగస్టు 29( ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ పథకం ద్వారా మంజూరైన సైన్స్ ల్యాబ్ నిర్మాణ పనులను గురువారం మండల నోడల్ ఆఫీసర్ పోతుగంటి నరసయ్య పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పీఎం శ్రీ ద్వారా మంజూరైన ఈ సైన్సు ల్యాబ్ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు వరం లాంటిదని, ఈ సైన్స్ ల్యాబ్ విద్యార్థుల ఆలోచన నైపుణ్యాలను అభివృద్ధి పరచడానికి, ప్రయోగాల ద్వారా వాస్తవ విషయాలను తెలుసుకోవడానికి, పరిశీలన శక్తిని పెంపొందించడానికి విద్యార్థులకు ఉపయోగ పడుతుందనితెలిపారు. వారితో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి, ఓరుగంటి రమేష్, పి ఈ టి మామిండ్ల సోమల్లు పాల్గొన్నారు.



# నేటి తరానికి ఆదర్శం భూమయ్య,



**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి,**

శాయంపేట ఆగస్టు 29 ప్రజా జ్యోతి : కామ్రేడ్ పరికరాల భూమ య్య ఎంతో మందికి ఆదర్శంగా నిలిచాడు అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండలంలోని నేరే డుపల్లి గ్రామానికి చెందిన భూమయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా విగ్రహావిష్కరణలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తి జిల్లాల విభజన సమయంలో శాయంపేట మండలం వరంగల్ జిల్లాలోని ఉండాలనే తమ పోరాటంలో భూమయ్య పాలుపంచుకుని చురుకుగా వ్యవహరించారని గుర్తు చేసుకున్నారు. అతి సాధారణమైన జీవితం గడిపి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచి మండల చరిత్రలో నిలిచిపోయారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి మారపల్లి బుజ్జన్న, రాజు రాజేందర్ కట్టయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషా దినోత్సవం మరియు హాకీ క్రీడాకారులు



జనగామ జిల్లా ఆగస్టు29(పజాజ్యోతి ):-స్థానిక సెయింట్ మేరీస్ ఎంప్రూ పార్క్ పాఠశాలలో ఈరోజు వ్యవహారిక భాషా ఉద్యమ నాయకుడు గిడుగు రామమూర్తి పంతులు జన్మదిన సందర్భంగా ఘనంగా తెలుగు భాషా దినోత్సవం మరియు హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జన్మదిన సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని అనేక రకాల కార్యక్రమాల్ని నిర్వహించారు దానిలో భాగంగా ఆటల పోటీలు నిర్వహించారు...దీనిలో భాగంగానే పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసంగిస్తూ మాతృభాష గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేసి ఆటలు కూడా జీవితంలో కీలక పాత్రను పోషిస్తాయి అని కొనియాడారు ....దీనిలో భాగంగా ప్రధానోపాధ్యాయులు బసాని శ్రీధర్ రెడ్డి , వ్యాయామ ఉపాధ్యాయుల శ్రీధర్ తెలుగు భాష ఉపాధ్యాయులు గణేష్ ఇతర ఉపాధ్యాయులు ,మరియు విద్యార్థులు పాల్గొన్నారు....

# తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుడు పేరు పెట్టాలి

**మార్గం ఫౌండేషన్, స్టూడెంట్ ఫర్ సేవ ట్రస్ట్**



పాలకుర్తి ఆగస్టు29( ప్రజా జ్యోతి) తెలుగు విశ్వ విద్యాలయానికి తొలి తెలుగు ఆది కవి పాల్కురికి సోమ నాదుని పేరు పెట్టాలని గురువారం మార్గం ఫౌండేషన్, స్టూడెంట్ ఫర్ సేవ ట్రస్ట్ చైర్మెన్ మార్గం సాయి సందీప్ తేజ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు సాహిత్య చరిత్రలో ప్రాచీన కవి, తెలుగు భాషలో రాసిన తొలి విప్లవ కవి, ఆది కవి పాల్కురికి సోమనాథుడని, భాష సాహిత్యాల అధ్యయనం ప్రధాన లక్ష్యంగా ఏర్పడిన తెలుగు విశ్వవిద్యాలయానికి వారి నామకరణం చేయాలని అన్నారు. తెలుగు ప్రాచీన సాహిత్య వైభవాన్ని చాటినట్టు ఉంటుందని తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

మరిపెడ, ఆగస్టు29(ప్రజా జ్యోతి):



ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ రవి అన్నారు. పురుషోత్తమాయగూడెం, ఇటుకల గడ్డ తండా, మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో ఎస్టీ బా య్స్ హాస్టల్ కూన్య తండా లో ఆరోగ్య శిబిరం వైద్యాధికారి డాక్టర్ రవి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూఈ ఆరోగ్య శిబిరాల్లో 150 మంది కి రక్త నమూనాలు సేకరించి, పరీక్షించి మందులు పంపిణీ చేయడం జరి గింది అని అన్నారు. ప్రజలు ముఖ్యం గా పరిసరాలు పరిశుభ్రత పాటించాలని ,ఈగలు, దోమలు అవాసాలు పెరగకుండా జాగ్రత్త లు తీసుకోవాలని,స్వచ్ఛమైన నీరు త్రాగాలని, ఆహార పదార్థాలు వేడిగా ఉన్నపుడే తినాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అన్ని రకాల పరీక్షలు ప్రతి రోజు చేయడం జరుగుతుందని ప్రజలు అందరు వినియోగించుకోవాలిని డాక్టర్ రవి తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి,మల్టీ లెవల్ హెల్త్ ప్రొవిడర్లు సాయిశ్రీ,అఖిల,సిరి, హెల్త్ సూపెర్వైసోర్ కృష్ణ ,ఆచార్యులు, లక్ష్మి, ఏఎన్ఎంఎస్ లు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన కూతుర్లు ,

శాయంపేట ఆగస్టు 29 ప్రజా జ్యోతి :



మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన కుసుంబ దామోదర్ విమల దంపతులకు ఇద్దరు కుమారులు ఒక కూతురు ఇటీవలే దామోదర్ మరణించాడు, ఏడాది కాకముందే అదే ఇంట్లో తన చిన్న కొడుకు వేణు (48) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు, వేణుకు ఇద్దరు కూతుర్లు ఐష్, రేష్మ వారే తండ్రికి తలకొరివి పెట్టారు. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన కూతుర్లను చూసిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కంటతడి పెట్టుకున్నారు.

## కాజీపేటలో టి యూ డబ్ల్యూ జే (హెచ్ 143) సభ్యత్వ నమోదు



కాజీపేట, ఆగస్ట్ 29 (ప్రజాజ్యోతి) : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 సభ్యత్వ నమోదు కార్యక్రమంను కాజీపేట మీడియా పాయింట్ లో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా పాయింట్ అధ్యక్ష కార్యదర్శులు బత్తిని రాజేందర్ గౌడ్, కట్కూరి రవికుమార్ లు సభ్యత్వ నమోదు రసీదులు పాత్రికేయులకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాత్రికేయులంతా సభ్యత్వ నమోదు స్వీకరించి యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో చిన్న మధ్య తరహా పత్రికల సంఘం ఉమ్మడి జిల్లా కోశాధికారి బుర్ర శ్రీనివాస్ గౌడ్, స్థానిక పాత్రికేయులు మట్టెడ సదానందం, వెంకట్, రంజిత్, శ్యాం కుమార్, శ్రీహరి, బుర్ర స్వప్న, సదానందం, సుకుమార్, శ్రీనివాస్, షాకీర్, సుదర్శన్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యాన్ చంద్ స్ఫూర్తితో యువత క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలి





**- వరంగల్ కలెక్టర్ డా.సత్య శారద**

వరంగల్ సిటీ, ఆగస్టు29 (ప్రజాజ్యోతి): హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా వరంగల్ వెంకట్రామ కూడలి నుండి ఓ సిటీ మైదానం వరకు నిర్వహించిన జాతీయ క్రీడోత్సవ ర్యాలీను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా జెండా ఊపి ప్రారంభించారు. క్రీడాకారులతో కలెక్టర్ పరిచయం చేసుకొని, క్రీడాకారులచే నిర్వహించిన జూడో, కరాటే, రెస్లింగ్ ప్రదర్శనలను కలెక్టర్ పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్రీడాకారులతో కలసి కాసేపు సరదాగా కబడ్డీ, క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యానచంద్ సేవలను గుర్తు చేసుకుంటూ జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఏర్పాటు చేయడం హర్షణీయమని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడలు విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్యం దృఢంగా ఉండేందుకు సహకరిస్తాయని, అలాగే క్రీడలు రోజువారీ జీవితంలో భాగంగా ఉండాలన్నారు. మేజర్ ధ్యాన్ చంద్ స్ఫూర్తితో యువత హాకీ వంటి క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలన్నారు. ఒలింపిక్స్ లో 4 సార్లు స్వర్ణ పతకాలు గెలిచిన ధ్యాన్ చంద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో ప్రతిభ కనబర్చాలన్నారు. అంతేకాకుండా క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు ప్రొఫెషనల్ ప్లేయర్స్ గా ఎదిగి, ఒలింపిక్స్ కు దేశానికి ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఓ సిటీ స్టేడియంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు కోచ్ లు, ఫిజికల్ డైరెక్టర్లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి సత్యవాణి, జాతీయ యువజన అవార్డ్ గ్రహీత పరశురాములు, కోచ్ లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలి





**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**- పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ**

వరంగల్ సిటీ, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి): జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా గురువారం వరంగల్ నగరంలోని పలు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వరంగల్ నగరంలోని పైడిపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, పట్టణ ఆరోగ్య ఉప కేంద్రాన్ని, ఆరేపల్లి పట్టణ ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. పైడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ అందుబాటులో లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ తాకీదులు జారీ చేయాల్సిందిగా ఆదేశించారు. యుపీహెచ్సీలో అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న ఔషధాలు, ఔషధాల జారీ వివరాల రిజిస్టర్ లను పరిశీలించారు. తద్వారా పైడిపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ఆశ వర్కర్ల గురించి ఆరా తీయగా వారు హెల్త్ క్యాంప్ లో ఉన్నారని యూపీహెచ్సి సిబ్బంది తెలుపగా, పైడిపల్లి గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్న ఆశా వర్కర్లతో పాటుగా వైద్యం చేయించుకుంటున్న పేషెంట్స్ లతో కలెక్టర్ నేరుగా వీడియో కాల్ ద్వారా అందిస్తున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఆరేపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసిన అనంతరం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మందుల పిచికారి చేస్తున్న సిబ్బందితో కలెక్టర్ మాట్లాడి ప్రణాళిక బద్ధంగా మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమలు ప్రబలకుండా మందుల పిచికారి చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు సిబ్బంది సమయపాలన పాటిస్తూ మానవతా దృక్పథంతో రోగులకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. మలేరియా డెంగీ విష జ్వరాలు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, ఫీవర్ సర్వే ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ నోడల్ ఆఫీసర్ మోహన్ సింగ్, మహమ్మద్ ఇక్బాల్, వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు అరికట్టడమే పోలీస్ లక్ష్యం.

**పరకాల ఏసీపీ కిషోర్ కుమార్**



ప్రజాజ్యోతి ఆగస్టు 29 ఆత్మకూర్. గుడెప్పాడు గ్రామం నుండి పరకాల కు వెళ్లె నేషనల్ హైవే గుంతలు పడి ప్రమాదాలు జరుగుతుండడంతో నివారణ కోసం సిమెంట్ కాంక్రీట్ వేసి గుంతలు పూడ్చుతున్నామని పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ అన్నారు. ఆత్మకూరు మండలం గూడెప్పాడు గ్రామం నుండి కొత్తగట్టు క్రాస్ రోడ్ వరకు జాతీయ రహదారిపై పడ్డ గుంతలన్నీ ప్రమాదకరంగా మారడంతో వాటిని గుర్తించిన పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టారు. గురువారం ఉదయం సిమెంట్ కాంక్రీట్ తో రోడ్లపై పడ్డ గుంతలన్నిటిని పూర్తి వేశారు. ఎక్కడ ప్రమాదాలు జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకున్నట్టు ఏసిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ సంతోష్ కుమార్, ఎస్సై పరమేశ్వర్, పోలీసులు పాల్గొన్నారు

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం
- రుణమాఫీ కానీ రైతులు ఎవరు అధైర్య పడవద్దు
- ప్రతిపక్షాలు చెప్పే చెప్పుడు మాటలు పట్టించుకోవద్దు
- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





పర్వతగిరి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి) : పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి భవనం నందు పర్వతగిరి మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని కళ్యాణ లక్ష్మి, షాదిముభారక్ 45 లబ్బిదారులకు సుమారు 45లక్షల 5వేల 220 రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.

**56 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి...** మండల పరిధిలోని పలు గ్రామాలలో అనారోగ్యానికి గురైన వారు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన 56 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు సుమారు 18 లక్షల 67వేల 565 రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యంసిఎం రేవంత్ రెడ్డి ఎన్నికలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ చేసిన మన ప్రజా ప్రభుత్వం.రాష్ట్రంలో ఉన్న పేదలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ నెంబర్ కి కాల్ చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని తెలియజేశారు. రుణమాఫీ కానీ రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రతిపక్షాలు చెప్పే చెప్పుడు మాటలు పట్టించుకోవద్దని మీకు ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకొస్తే సమస్యను పరిష్కరిస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మనోజ్ గౌడ్, పాక్స్ డైరెక్టర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, కల్లెడ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడలు ముదరకొల రమేష్, మండల నాయకులు, పలు గ్రామాల అధ్యక్షులు, వర్ధన్నపేట మండల పరిధిలోని జిల్లా, మండల, గ్రామ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైరల్ ఫీవర్, టైఫాయిడ్, డెంగ్యూ, చికున్ గున్యాలతో సతమతం



- ఆస్పత్రులకు పరుగులు తీస్తున్న ప్రజలు
- చికిత్స, మందుల కోసం రూ. వేలల్లో ఖర్చు

డోర్నకల్ ఆగస్టు 29 (ప్రజాజ్యోతి).... ఏక్కడచూపినా జ్వరం, ఒళు నొప్పులతో జనం అల్లాడిపోతున్నారు. గ్రామాలు మంచాన పడుతున్నాయి. పల్లెనుంచి పట్నం వరకు ఇదే పరిస్థితి నెలకొంది. వైద్యం కోసం ఆసుత్రులకు పరుగులు పెడుతున్నారు.పల్లెల్లో పలు చోట్ల పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. దోమల దాడి కారణంగా డెంగ్యూ, మలేరియా వ్యాపిస్తుండటం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు డెంగ్యూ ఫీవర్ పేరుతో కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులు బాధితులను విలువు దోపిడీ చేస్తున్నాయి. తరుచూ కురుస్తున్న వర్షాలకు, మరో వైపు వేసవిని తలపించే ఎండలు వాతావరణంలో మార్పులు రావడంతో విష జ్వరాలు పెరిగిపో తున్నాయి. నెలరోజుల నుంచి ఇదే పరిస్థితి నెలకొని ఉంది. విష జ్వరాల బారిన పడిన వారిలో పిల్లలు అధికంగా ఉన్నారు. ప్రధానంగా డెంగీ లక్షణాలతో వస్తున్న వారు అధికంగా ఉంటున్నారు. ఆ తర్వాత స్థానంలో మలేరియా కేసులు ఉంటు న్నాయి

**పర్యవేక్షణాలోపం..** జ్వరం వస్తే చాలు ఆసుపత్రుల్లో అడ్మిట్ చేసుకుని అనంతరం డెంగీ టెస్ట్‌ల పేరుతో ఒక్కో రోగి వద్ద నుంచి రూ. 60 వేల వరకు వసూలు చేస్తున్నారు. ప్రతిరోజు ఒక్కో ఆసుపత్రిలో 40 నుంచి 80 మందికి పైగా రోగులు జ్వరంతో చూపించుకోవడానికి వస్తున్నారు. ఇందులో రోజుకు ఆరు నుంచి 10 మందికి అడ్మిట్ చేసుకుంటున్నారు. ప్రైవేట్ ఆసుపత్రు లకు సంబంధించి ల్యాబ్‌లలో నిబంధనలకు విరుద్ధంగా ఎన్ఎస్-1 టెస్ట్‌లు చేసి డెంగ్యూ అని చెప్పి అడ్మిట్ చేసుకుంటున్నారు.

**ఎంఎల్ హెచ్ పి సౌజన్య వివరణ :.....** డోర్నకల్ మండలంలోని బూర్గు పాడు గ్రామంలో గురువారం మెడికల్ క్యాంపు నిర్వహించి 50 మందికి టెస్ట్ చేయగా ఒకరికి మాత్రం డెంగ్యూ నిర్ధారణ అయిందని వారు తెలిపారు జ్వరాలతో ఉన్న వారిని డెంగ్యూ మలేరియా టెస్ట్ చేసి సామాన్య ప్రజలు జ్వరాలు నొప్పులతో ఎటు వెళ్లలేని పరిస్థితి నీ గమనించిన తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ ప్రజల కోసం అందుబాటు ఉండేలా ప్రతి పల్లె దావాఖానలో డెంగ్యూ మలేరియా పరీక్షలు నిర్ధారించుకునే విధంగా ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది ప్రైవేట్ ఆస్పత్రుల కంటే పల్లె దావకఖాన భిన్నంగా ఉండేలా తీర్చిదిద్దాలని పల్లె ప్రజలు జ్వరాలు నొప్పులు ఉన్న ప్రతి ఒక్కరూ అపోహ పడకుండా ఉండాలనిధైర్యంగా ఉండి డెంగ్యూ మలేరియా మన పల్లె దావఖానాలో టెస్టు చేయించుకోవాలని ఆమె తెలి పారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భారతి, వెంకన్న, ఏఎన్ఎం రజిత,సుభాని, ఆశ వర్కర్లు పాల్గొన్నారు

# కోళ్ల ఫారం ని తొలగిస్తాం.






**ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తాం...**

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.**

ప్రజాజ్యోతి ఆగస్టు 29 ఆత్మకూర్ స్వయంభుగా వెలసిన చెన్నకేశవ స్వామి దేవాలయం సమీపంలో ఏర్పాటుచేసిన కోళ్ల ఫారం తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కోళ్ల ఫారం ను తొలగించి.. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు మండలం నీరుకుల్ల, పెంచి కలపేట, కేశవాపురం గ్రామాల ప్రజలు పరకాల ఎమ్మెల్యే రేవురి ప్రకాష్ రెడ్డి నివాసంలో మూడు గ్రామాల ప్రజలు కలిసి వారి గోడు వెల్లబోసుకున్నారు. దుర్వాసనతో చస్తున్నాము.. దేవుని దగ్గర పూజలు చేసుకోకుండా పోతున్నాము.. మూడు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కి మొరపెట్టుకున్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. మీరు వెంటనే స్పందించి అన్ని శాఖల అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించాలన్నారు. గీతా కార్మికుల ఉపాధి లేకుండా పోయిందని వారి ఇబ్బందులను గుర్తించాలని కలెక్టర్ ను కోరారు. ఈ ప్రాంత ప్రజల ఇలవేల్పు దైవం శ్రీ చెన్నకేశవ స్వామి కి పూజలు చేసుకోకుండా భక్తులు ఇబ్బందులు పడుతున్నారని వారి ఇబ్బందులు తీర్చాలని అన్నారు. నేనే స్వయంగా వెళ్లి తనిఖీలు నిర్వహించి సమస్య పరిష్కరిస్తానని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి హామీ ఇచ్చారు. మీ అందరి సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని మూడు గ్రామాల ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అర్షం శ్రీనివాస్, గౌడ సంఘం పెద్దమనుషులు సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు మూడు గ్రాముల ప్రజలు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన తొలి మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య.



భీమదేవరపల్లి ఆగస్టు 29, ప్రజా జ్యోతి.: భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం నాయకులు ఎర్ర కార్తీక్ తమ్ముడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య. వారితోపాటు హనుమకొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, నక్క కృష్ణ, ఎర్ర కార్తీక్ ,తెలంగాణ అంబేద్కర్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పేల ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, మాదిగ ఇంటెలెక్షన్ విశ్లేషకుడు పొన్నాల వినోద్ కుమార్, వేముల జగదీష్, ఎండి యూసుఫ్ పాల్గొన్నారు.

## దేవాలయ పునర్నిర్మాణం కోసం పదివేల విరాళం ఇచ్చిన రమణారెడ్డి.



ఆత్మకూర్ , ఆగస్టు 29, ప్రజా జ్యోతి.: ఆత్మకూరు మండల కేంద్రంలో వెయ్యి సంవత్సరాల పూర్వం నిర్మాణం చేసిన శివాలయం శిథిల వ్యవస్థ చేరుకోవడంతో దాతలు భక్తులు ముందుకు వచ్చి పునర్నిర్మాణం పనులు పూర్తి కావస్తున్న పంచలింగాల శివాలయానికి కరివేద ప్రసన్న రమణా రెడ్డి 1,0116 చందా ఇవ్వడం జరిగింది. వారికి శివాలయం కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు.

## పోచమ్మ గుడి నిర్వహణపై ఫిర్యాదు

- ఇబ్బందులకు గురి చేస్తున్న చింత కృష్ణ
- ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 19వ డివిజన్ కాశీబుగ్గలోని పోచమ్మగుడిలో తరతరాలుగా తమ పూర్వీకుల నుంచి పూజలు చేస్తున్న తమను రెండేళ్లుగా కొంతమంది స్థానికులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, గుడి వంశ పరంపర కుమ్మరి పూజారుల కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కొమురయ్య, రాజేందర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇంతేజార్ గంజ్ పోలీసుస్టేషన్లో బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికుల మంటూ చింత కృష్ణ, నీలం శ్రీను, సత్యనారాయణ, తదితర వ్యక్తులు గుడిపై దౌర్జన్యం చేస్తూ తమను చిత్రహింసలకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇట్టి విషయాలను పరిశీలించి వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోచమ్మ గుడి శాలివాహన పూజారులు కోరారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

**బచ్చన్నపేట ఎస్సై కంకల సతీష్**




బచ్చన్నపేట ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):- సెప్టెంబర్ 7న వినాయక చవితిపండుగను పురస్కరించుకొని నిర్వహించే గణపతి నవ రాత్రి ఉత్సవాలకు పోలీసుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని బచ్చన్నపేట ఎస్సై కంకల సతీష్ తెలిపారు. గురువారం బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ లో గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్బంగా గణపతి ఉత్సవ కమిటీ నిర్వహకులతోటి సమావేశం ఏర్పాటు చేసి తీసుకోవాలిసిన జాగ్రతల గురించి వివరించారు. గణపతి మండపాలు వేసే వారు తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి పొందాలి. రెండు బాక్స్ టైప్ లౌడ్ స్పీకర్లను మాత్రమే వాడాలని. రాత్రి 10 గం నుంచి ఉదయం 6 గంటల వరకు స్పీకర్లు వినియోగించరాదని. విద్యుత్ కనెక్షన్ కోసం డీడీ తప్పనిసరిగా తీసుకోవాలని అనుమతి లేకుండా విద్యుత్ తీసుకుని ప్రమాదాలకు దారితీయకుండా చర్యలు తీసుకోవాలన్నారు .మండపాలతో రోడ్డును మూసివేయరాదని వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించరాదని డీజేలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదని రాత్రి 10 గంటలు దాటిన తర్వాత మైక్‌లు ఆఫ్ చేయాలని . సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలన్నారు అగ్నిప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

## అధికార దుర్వినియోగం చేస్తున్నా జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు29(ప్రజాజ్యోతి) : మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో అధికారుల చర్యలతో ఒక్క ఫైల్ కదలడానికి సుమారు నాలుగు నెలల సమయం పైన పడుతోందని ప్రజలు చర్చించుకోవడంలో సందేహమే లేకపోలేదు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో వీఆర్వో లకు జూనియర్ అసిస్టెంట్ గా నియమించే క్రమంలో కొంతమందికి వీఆర్ ఏ లకు కావాల్సిన చోట నియమించుకోవడానికి బాగానే ముడుపులు ముట్టచెప్పినట్లు ఆరోపణలు కూడా వచ్చినట్లు సమాచారం. త్వరలో ఎవరి దగ్గర ఎంతెంత తీసుకున్నారు అని బయట పెట్టటానికి ఒక సంఘం ప్రయత్నిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మహబూబాబాద్ జిల్లా ప్రజలకు జిల్లా ఏర్పడడం ఒక గొప్ప వరంగా ఉంటదనుకుంటే కొంతమంది అధికారుల తీరు వల్ల పేరుకు కేవలం జిల్లా గానే మిగిలిపోతోంది. కొత్త జిల్లా వల్ల ప్రజల సమస్యలు త్వరత్వరగా పరిస్కృతం అవుతాయని ఆశతో ఉన్న జిల్లా ప్రజలకు ఆశగానే మిగిలిపోతుంది తప్ప పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఎందుకంటే ఉమ్మడి వరంగల్ జిల్లా ,ఖమ్మం ఇలాంటి పెద్ద పెద్ద నగరాలు జిల్లా కేంద్రాలుగా ఉన్నప్పుడు కూడా ఉద్యోగుల్లో ఎలాంటి తారతమ్యం లేకుండా ఐక్యమత్యంతో అన్నదమ్ముల్ల అక్క చెల్లెలుగా, స్నేహపూర్వక వాతావరణంతో ఉద్యోగుల్లో సందడి వాతావరణం నెలకొనేలా ఉద్యోగులు పనిచేశారు. కానీ ఈ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కేవలం ఖమ్మం,వరంగల్ ఉద్యోగులని విభజించి ఈ కార్యాలయం ఖమ్మం అర్బన్ అంటూ కొంతమంది అధికారులు మాట్లాడుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. మేము పోరాటం చేసి ఐనా మహబూబాబాద్ జిల్లాని పూర్వం ఖమ్మం జిల్లాలో కలిపే విధంగా చేస్తాం అని ఉద్యోగుల పట్ల అనుకుంటున్నట్లు వినికిడి సమాచారం. జిల్లా వాళ్ళ అధికారం చిన్నదైన స్థానిక జిల్లాలో ఉన్న పై స్థాయి ఉద్యోగులను లెక్క చేయకుండా పై స్థాయి ఉద్యోగులను విధుల్లో ఇబ్బంది పెట్టి ఉపయోగించుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం. వారు చెప్పినట్లు వినకపోతే మెమోలు, షోకాజ్ లు అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నట్లు ఏ కార్యాలయం వెళ్లిన ఆ అధికారి తన స్థాయికి మించి జిల్లా అధికారులను సైతం నోటి దురుసుగా మాట్లాడుతున్నారని,ఆ అధికారి ప్రవర్తన పైనే జిల్లాలో చిన్న ,పెద్ద ఉద్యోగులు చర్చించుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ సమీకృత కార్యాలయంలో గల ఇతర శాఖల కార్యాలయాల వద్దకు ప్రజల సమస్యలు పరిష్కరించుకొనుటకు వచ్చిన కార్యాలయాలలో కనీసం కూర్చోడానికి ఉన్న కుర్చీని సైతం కూడా తీసేయించినట్టు సమాచారం. ప్రజలు తమ సమస్యలను పరిష్కరిం చుకొనుటకు జిల్లా కలెక్టర్ వినతులు,అర్జీలు,దరఖాస్తులు సమర్పించిన సంబంధిత కార్యాలయాల్లో కనీసం సమాచారం కూడా ఇవ్వకపోతే సమస్యలు ఎలా తీరుతాయి.?ప్రజలు తమ సమస్యల నివృత్తి కోసం వచ్చిన, అర్జీ పెట్టిన కనీసం జిల్లా కలెక్టర్ కూడా కొన్ని అర్జీలు అందడం లేదని విశ్వసనీయ సమాచారం. కొంతమంది అర్జీదారులు అర్జీలు సమర్పించిన తమ సమస్య పరిష్కారం దిశగా సంబంధిత అర్జీ ఎక్కడి వరకు వచ్చింది అని అడగటానికి వచ్చి నిర్లక్ష్యంగా సమాధానం చెప్తారా అనడంలో సందేహమే లేదు"మీ కోసం మేము పనిచేయటం లేదు, కలెక్టర్ చెప్తేనే మేము చేస్తాము,మేము మీకు సేవకులం కాదు. అధికారులం,మీరు మమ్మలని ఎందుకు ఆడుతారు.?" అని ఇలా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పటం జరుగుతోంది. "మీకు మాత్రమే సమస్యలు ఉన్నాయా,మాకు సమస్యలు లెవ్వా.? మా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలి." మీరు ఎవరికి పిటిషన్ ఇచ్చారో వారినే వెళ్లి అడగండి,అని వాళ్ళ అధికార జులుంనీ ప్రదర్శిస్తున్నారు. వీరందరికీ ఒక అధికారి అడ్డంగా ఉంటున్నాడు. పెద్ద వారు తినేటపుడు మాత్రమే చిన్న ఉద్యోగులు తినాలి. వారు తినకపోతే తినకూడదు. ఆ అధికారి రాత్రి సమయంలో ఉంటే అందరూ ఉండాలి. వారి ఒక్కరికీ పని ఉంటే జిల్లా కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు చిన్న నుంచి పెద్ద స్థాయి వరకు ఉద్యోగులు అందరూ ఉండాలి. ఇక్కడే రాత్రి పడుకుంటే పడుకోవాలని హుకుం కూడా జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విధంగా తమ అధికారాన్ని ప్రజల మేలు కొరకు కాకుండా తమ స్వలాభం కోసం,తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారని తోటి ఉద్యోగులే చర్చించుకోవడం గమనార్హం. జిల్లాగా ఏర్పడి ఏడు సంవత్సరాలు అయినా ఎప్పుడూ ,ఎన్నడూ జరగని విషయాలు,మహ బూబాబాద్ జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయంలో ఉద్యోగులు చర్చించుకుంటున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్న జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యమేమిటో అర్థం కాక కొంతమంది ఉద్యోగులు ఇక్కడ జరుగుతున్న వేధింపులను భరించలేక బదిలీపై ఇతర జిల్లాలకు వెళ్లినట్లు కూడా విశ్వసనీయ సమాచారం. గత ఎనిమిది నెలలుగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏం జరిగిందో రోజు వారీ శీర్షికలో ప్రచురించబడును.

## ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవిన్యూ యంత్రాంగం విఫలం

### తహసీల్దార్ పట్టించుకోవడం లేదు

### కబ్జాకు గురైనట్లు అన్ని డాక్యుమెంట్లు ఇచ్చినా పట్టించుకోవడం లేదు

పాలకుర్తి, ఆగస్టు 29(ప్రజాజ్యోతి):-తమ గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు అన్ని సాక్ష్యాలు ఇచ్చిన తహసీల్దార్ పట్టించుకోవడం లేదని మల్లంపల్లి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని ఎర్రబోడు వద్ద గల సర్వే నెంబర్ 341లో మొత్తం 15 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని గ్రామస్తులు గంగారపు సోమయ్య, గంగారపు సందీప్ కుమార్ తెలిపారు. ఇదే విషయమై అన్ని సాక్షాలతో, డాక్యుమెంట్లతో చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చామని, కానీ ఆయన ఏమాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వ్యక్తులకు ఫోన్ చేసి రమ్మన్నామని, కానీ వారు రావడం లేదని ఎమ్మార్వో తెలిపారని చెప్పారు. వారు రాకపోతే తాను చేసేదేముందని ఎమ్మార్వో సమాధానం ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు. కావాలంటే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసుకోవాలని ఆయన చెప్పారని అన్నారు. ఓవైపు హైడ్రా పేరుతో హైదరాబాద్ లో ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటుంటే ఇక్కడ మాత్రం రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కోరారు.



# మైనర్ బాలికపై అత్యాచారం కేసులో కోర్టు తీర్పు హర్షనీయం

**- పసి మొగ్గలను చిదిమేస్తున్న కామాంధులకు చెంపపెట్టు లాంటి తీర్పు**

**- వరంగల్ ఏసిపి నందిరాం నాయక్**

వరంగల్ సిటీ, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):వరంగల్ నగరానికి చెందిన ఏడు సంవత్సరాల మైనర్ పాపను చాక్లెట్ కొనిస్తానని మోటార్ సైకిల్ పై తీసుకొని మార్గమధ్యలో చెట్లపొదలలోకి తీసుకొని వెళ్లి బాలికపై లైంగిక దాడి చేయడం జరిగింది. తీవ్ర రక్తస్రావంతో ఇంటికి వచ్చిన బాలికను జరిగిన విషయాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు తీవ్ర రక్తస్రావంలో ఉన్న బాలికను ఎంజిఎం హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం అడ్మిట్ చేశారు. విషయం తెలుసుకొని 2019 సంవత్సరంలో మట్టేవాడ పోలీస్ స్టేషన్లో తగు చర్య నిమిత్తం ఫిర్యాదు చేయడంతో అప్పటి సీఐ ఎల్ జీవన్ రెడ్డి ఫోక్సో చట్టం ప్రకారంగా కేసు నమోదు చేయగా తదుపరి దర్యాప్తు నిమిత్తం అప్పటి వరంగల్ ఏసిపి చంద్రయ్య ఇట్టి కేసులో పూర్తి విచారణ జరిపి సాక్షా దారాలు సేకరించి నిందితుడైన ప్రభు చరణ్ ను పట్టుకొని కోర్టులో చార్జ్ దాఖలు చేయడం జరిగినది. ప్రస్తుత వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ ప్రత్యేక చొరవ తీసుకొని వరంగల్ ఎ సి పి నందిరాం నాయక్ మరియు మట్టేవాడ సిఐ గోపి అభ్యర్ధన మేరకు డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సత్యనారాయణను నియమించినారు. ఇట్టి కేసులో సాక్షాదారులను పరిశీలించి వాదోపవాదాలను విన్న తర్వాత వరంగల్ జిల్లా ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానం రెండవ అదనపు స్పెషల్ వరంగల్ న్యాయమూర్తి మనీషా శ్రవణ్ ఉన్నం సంచలనాత్మకమైన తీర్పు ఇచ్చారు. ఇట్టి కేసు విచారణలో నేరం రుజువైనందున సదరు ముద్దాయి కి 20 సంవత్సరాల జైలు శిక్ష, 20 వేల రూపాయల జరిమానా విధించినారు. బాధితురాలికి 10 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించే విధంగా చూడాలని భరోసా న్యాయధికారులకు సూచించారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ మగ్రి వాసుదేవరెడ్డి వాదనలు వినిపించారు. కేసు విచారణలో ప్రత్యేక చొరవ తీసుకున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కోర్టు కానిస్టేబుల్ రఘు లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ, డిసిపి సెంట్రల్ జోన్ సలీమా, మరియు ఎసిపి వరంగల్ నందిరాం నాయక్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇది దేశంలోనే పెద్ద సంచలమైన తీర్పు మరియు బాధితురాలికి ఉపశమనం కోసం పది లక్షల రూపాయలు ప్రకటించడం దేశంలోనే మొదటి సారి అని తెలిపారు.



# గిరిజన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక తీజ్ వేడుకలు





**-పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**-గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని గిరిజనులతో కలిసి నృత్యం చేసిన ఎమ్మెల్యే**

సంగెం,ఆగస్టు29(ప్రజాజ్యోతి): ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే తీజ్ ఉత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని,మన ఆచారాలు,సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు .గురువారం మండలంలోని చింతల పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వాలు నాయక్ తండా,మట్యా నాయక్ తండాలలో జరిగిన తీజ్ ఉత్సవంలలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తీజ్ పండగ సందర్భంగా గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని గిరిజనులతో కలిసి నృత్యం చేశారు .ప్రకృతిని ఆరాధిస్తూ గొప్పగా పూజించే తీజ్ ఉత్సవాల్లో పాల్గొని,గిరిజనులందరికి తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం డప్పు వాయిద్యాల మధ్య మొలకల బుట్టలతో ఊరేగింపు చేస్తున్న గిరిజన యువతులతో కలిసి ఎమ్మెల్యే నృత్యం చేశారు.భిన్నత్వాలకు ఆలవాలమైన భారతదేశంలో ప్రతి ఒక్కరూ వారి పద్ధతుల్లో సర్వమానవాళి శ్రేయస్సు,పర్యావరణహితం కోసం ఉత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కందగట్ల కళావతి-నరహరి,స్థానిక మాజీ సర్పంచ్ ఇండ్ల రవి కుమార్,మాజీ ఉపసర్పంచ్ బండి రాధిక,నాయకులు కార్యకర్తలు తండావాసులు తదితరులు పాల్గొన్నారు



# గవర్నర్ సభలో పాల్గొన్న డాక్టర్ రాపోలు సత్యనారాయణ



**పాలకుర్తి ప్రాంత ప్రాశస్త్య వివరణ**

**తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని విజ్ఞాపన**

పాలకుర్తి, ఆగస్ట్ 29(ప్రజాజ్యోతి):-తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గురువారం జనగామ జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో పాలకుర్తికి చెందిన రచయిత డాక్టర్ రాపోలు సత్యనారాయణ పాల్గొన్నారు. సభ కోసం వివిధ రంగాల నుంచి జిల్లా యంత్రాంగం ఎంపిక చేసి ఆహ్వానించిన ఇరవై మంది ప్రముఖులలో సత్యనారాయణ ఒకరుగా ఉన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ కు పాలకుర్తి ప్రాంత కవుల ప్రాశస్త్యాన్ని, ఉద్యమకారుల త్యాగాలను, చరిత్రను వివరించారు. తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని విజ్ఞప్తి చేసారు. సత్యనారాయణ మాట్లాడుతుండగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో పాటు ఎంపి డాక్టర్ కడియం కావ్య, ఎంఎల్ఏలు కడియం శ్రీహరి, డాక్టర్ పల్ల రాజేశ్వర్ రెడ్డి, అధికారులు ఆసక్తిగా ఆలకించారు.

# జన్మదిన వేడుకలకు హాజరైన పాలకుర్తి ప్రెస్ క్లబ్ టీమ్



పాలకుర్తి, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):- మండలంలోని వల్మీడి గ్రామానికి చెందిన న్యూస్ ఇండియా పాలకుర్తి ప్రతినిధి, పాలకుర్తి ప్రెస్ క్లబ్ సభ్యులు రిపోర్టర్ కోల రాము చైతన్య దంపతుల కూతురు, చిన్నారి దిష్య మొదటి సంవత్సర పుట్టినరోజు వేడుకలను గురువారం శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు, ఈ జన్మదిన వేడుకలకు పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గూడూరు లెనిన్, ప్రదాన కార్యదర్శి చెరిపెల్లి అశోక్ మహర్షి, గౌరవ అధ్యక్షులు, మాసంపెల్లి నాగయ్య, ఉపాధ్యక్షులు, బండిపెల్లి మధు, గౌరవ సలహాదారు గుమ్మడి రాజుల సాంబయ్య, రేపాల అశోక్, ట్రెజర్ కొత్తకొండ వాసు ,సభ్యులు, తోడేటి ఆంజనేయులు, తూటీ పర్శరాములు, మామిండ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## కాలు విరిగిందని ఆసుపత్రికి వస్తే.. ప్రాణం పోయింది

**వరంగల్ సిటీ, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):**



'వైద్యో నారాయణో హరి' అనే నానుడి నుండి ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం అంటేనే పారిపోయే పరిస్థితి వచ్చింది. అప్పుడు "అజార" లో, మొన్న "సంరక్ష", "సత్య" లో, నేడు "ఎన్ఎస్ఆర్" లో వైద్యం వికటించి నిండు ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి ఏర్పడింది. వివరాలలోకెళితే ములుగు జిల్లా రామచంద్రపురం మండలంకు చెందిన హరి ప్రసాద్ అనే వ్యక్తి ఆగస్టు 25 ఆదివారం రోజున జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి అదేరోజు సాయంత్రం వరంగల్ నగరం ములుగు రోడ్డు ఆరేపల్లి లోని ఎన్ఎస్ఆర్ ఆసుపత్రిలో వైద్యం కోసం అడ్మిట్ అయ్యాడు. పరిశీలించిన వైద్యులు హరి ప్రసాద్ కాలుకు ఇన్ఫెక్షన్ ఏర్పడిందని కాలు తీసేయాలని పేషంట్ బంధువులకు తెలిపారు. మంగళవారం నాడు ఆపరేషన్ చేశారు. ఆపరేషన్ విఫలమైందని బుధవారం మరోసారి ఆపరేషన్ చేశారు. అదే రోజు రాత్రి హడావుడి చేసి పేషంటు పరిస్థితి విషమంగా ఉందని బంధువులను నమ్మించారు. తీరా అర్ధరాత్రి హరిప్రసాద్ చనిపోయాడని తెలిపి శవాన్ని తీసుకెళ్లాలని సూచించారు. దీంతో కంగు తిన్న పేషెంట్ కుటుంబ సభ్యులు వైద్యులను నిలదీశారు. కాలు విరిగిందని ఆసుపత్రికి వస్తే ప్రాణం ఎలా పోతుందని ప్రశ్నించారు. వైద్యులు పొంతన లేని సమాధానాలు చెప్తూ ఉండడంతో హరిప్రసాద్ కు అందించిన వైద్యంపై అనుమానాలు వెలిబుచ్చారు. అర్హత లేని డాక్టర్లతో ఆసుపత్రిని నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలు బలికొంటున్న ఎన్ఎస్ఆర్ ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట నిరసన చేపట్టారు. మృతుడికి భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. అకారణంగా ఒక వ్యక్తి ప్రాణాన్ని బలిగొని ఆ కుటుంబాన్ని రోడ్డున పడేసినందుకుగాను ఆ కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని మృతుడి తరుపు బంధువులు డిమాండ్ చేశారు. అనుభవం లేని వైద్యులతో ఆసుపత్రిని నడుపుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఎన్ఎస్ఆర్ ఆసుపత్రి పై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## దుర్గం హాస్పిటల్‌లో దారుణం...

-మొదటిపేజీ తరువాయి

రోజులుగా వైద్యం చేస్తూ ఏం కాదు బాగానే ఉన్నాడని చెబుతూ లక్షలాది రూపాయలు వసూలు చేసే నేడు వెంటిలేటర్ మీదనే ఉన్నాడు మీరు తీసుకొని వెళ్ళండి అని అంటు తమపైనే దురుసుగా ప్రవర్తిస్తున్నారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. చేతికంది వచ్చిన కొడుకును నిర్లక్ష్యంగా వైద్యం అందించి పొట్టన పెట్టుకున్నారని మృతుని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

## బ్రేకప్ చెప్పినా... వదలని ఉన్మాది

హైదరాబాద్ : హైదరాబాద్‌లో దారుణం చోటుచేసుకుంది. యువతిని ఓ యువకుడు కత్తితో పొడిచి చంపాడు.. అయితే.. ఆమెను చంపింది మాజీ ప్రియుడేనని పోలీసులు తెలిపారు. ఈ దారుణ ఘటన హైదరాబాద్ గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపన్ పల్లి తండాలో చోటుచేసుకుంది.. అర్ధరాత్రి ప్రియురాలిపై కత్తితో దాడి చేసి ప్రియుడు పరారయ్యాడు.. ఈ క్రమంలో.. అడ్డుకోబోయిన మరో ముగ్గురు యువతులకు కూడా గాయాలయ్యాయి.. ప్రేమించిన యువతి బ్రేకప్ చెప్పింది.. అయినా.. ఆమెను పెళ్లి చేసుకోవాలంటూ వెంటపడిన యువకుడు ఆమెను చంపి పరారైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కర్ణాటక బీదర్కు చెందిన రాకేశ్ అనే వ్యక్తి మాదాపూర్లోని ఓ ప్రైవేటు హాస్టల్లో ఉంటున్నాడు. అతనికి నల్లగండ్లలో బ్యూటీషియన్గా పనిచేస్తున్న పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ వెస్ట్కు చెందిన దీపన

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక "తీజ్ ఉత్సవం"







### - బంజారాలకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుంది
### - వర్ధన్నపేట, నర్సంపేట ఎమ్మెల్యేలు కె.ఆర్. నాగరాజు, దొంతి మాధవరెడ్డి
### - గుండ్ల సింగారంలో ఘనంగా తీజ్ ఉత్సవం

హన్మకొండ, ఆగస్ట్29( ప్రజా జ్యోతి): హన్మకొండ గుండ్ల సింగారంలో తీజ్ ఉత్సవం ఘనంగా నిర్వహించారు.తీజ్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు కల్పనా సింగులాల్, అధ్యక్షుడు, స్థానిక కార్పొరేటర్ రవి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు,నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మాజీ ఎంపీ సీతారాం నాయక్, బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి పాల్గొని లంబాడీలతో కలిసి నృత్యం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడీల సంస్కృతి చాలా గొప్పదని లంబాడీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నది అని తెలిపారు. దసరా పండగకు మహిళలకు చీరలు అందిస్తున్న లాగానే తీజ్ పండుగకు లంబాడి మహిళలకు వారి సాంప్రదాయా దుస్తులు అందించే విధంగా కృషి




చేస్తామని అన్నారు. బంజారా భవన్ నిర్మాణం కోసం నిధులు ఇప్పటికే మంజూరు అయ్యాయని త్వరలోనే భవన నిర్మాణం కోసం శంకస్థాపన చేస్తామని తెలిపారు. సంతు సేవాలాల్ దయతో వీలైతే ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నృత్యాలు చేశారు.

# మీడియా ముసుగులో ఇసుక దందా

**భూపాలపల్లి బ్యూరో ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలో నడుస్తున్న ఇసుక రీచుల పై కవరేజీ కి వెళ్ళిన మీడియా మిత్రులకు ఓ సంఘటన విచిత్రంగా మారింది ఉమ్మడి మహాదేవపూర్ మండలంలో ఇసుక క్వారీ లు ఎన్నో నడిచిన ప్రతి ఇసుక క్వారీ పై కవరేజ్ కి కెళ్ళిన ఏ మీడియా మిత్రులకు చేదు అనుభవం ఎదురు కాలేదు కానీ పలిమెల మండలంలో కవరేజ్ పై వెళ్లిన ఇసుక మాఫియా యజమాన్యం తీరుపై ఒక్కసారిగా వారి తీరు చూసి కంగుతున్నారు. వాస్తవ పరిస్థితులకు వెళితే గురువారం రోజున కొందరు మీడియా మిత్రులు ప్రజాసంఘనాయకులతోని పలిమేల క్వారీ లో జరుగుతున్న అవినీతిని బయట పెట్టడానికి వెళ్లిన సందర్భంలో అక్కడున్న ఇసుక క్వారీ యజమాన్యం విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తూ అడ్డు అదుపు లేకుండా ఇష్టరీతిన వ్యవహరిస్తున్న తీరు చూసి అవక్కయ్యారు.అక్కడ ఇసుక క్వారీ యజమాన్యం మీడియా సంస్థ పేరు చెప్పుకుంటూ ఎవరొచ్చిన మీరు భయపడకండి అంతా నేనున్నా అనే ధైర్యం ఇచ్చి ఎదురు దాడీ చేయండి అనే పరిస్థితి కల్పించారంటే ఇసుక మాఫియా ఏ స్థాయికి చేరిందో ఇట్టే తెలిసిపోతుంది. పలిమెల ఇసుక క్వారీలో ఈ తథ%శీ%గం చూసి ప్రజా సంఘ నాయకులు ప్రజలు అవక్కయ్యారు. అక్కడ టిఎస్ఎండిసి అధికారులు దగ్గర ఉండి వసూళ్లకు పాల్పడుతున్న తీరును అధికారుల దృష్టికి తీసుకు వెళితే కనీస పర్యవేక్షణా లేని పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి మాఫియా దందాను ఇలాగే ప్రోత్సహిస్తే ఈ ప్రాంత మీడియాపై అధికారులపై కూడా దాడులు చేసే పరిస్థితి ఎదురు కాక తప్పదనీ భవిష్యత్తు లో దాడులు కూడా జరుపుతారని ఈ ప్రాంత ప్రజలు భయపడుతున్నారు.

క్వంటాలు లేక విచ్చలవిడిగా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా క్వారీలో మీడియా మిత్రులు అడుగు పెట్టకుండా రౌడీలా వ్యవహరిస్తున్న వారి యజమానులపై చర్యలు తీసుకోకుంటే భవిష్యత్తులో చాలా ప్రమాదాలు జరిగే అవకాశాలు లేకపోవని ఈ ప్రాంత వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా టిఎస్ఎండిసి అధికారులు స్పందించి పలిమెల క్వారిపై చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత వాసులు